

# చీమలు పెట్టిన పుట్టలు...

విమలాగౌతమ్

''బోలో భారత్‌మాతాకీ''

''జై''

''బోలో మహాత్మా గాంధీకీ''

''జై''

*   *   *

''ఏమిట్రా అబ్బాయ్! ఆ జై జై ధ్వానాలు— అవేనా''

''గాంధీగారూ వాళ్ళు, సత్యాగ్రహం చేస్తున్నారే బామ్మా''

''అదేం ఆగ్రహంరా నాయనా''

''బ్రిటిష్‌వాళ్ళు మనల్ని ఇన్నాళ్ళూ బానిసలుగా చేసి పరిపాలిస్తున్నారుగదే — వాళ్ళని దేశం వదలి వెళ్ళిపొమ్మనీ, మన దేశానికి స్వరాజ్యం యివ్వాలనీ, సత్యాగ్రహం చేస్తున్నారు''

''అదేమిట్రా నాయనా — సీమదొరలు మనల్ని బాగానే పరిపాలిస్తున్నారుగదా!''

''ఆఁ! బాగానే పరిపాలిస్తున్నారు! ఏమిటి మనల్ని బానిసలుగా చూడటమా — మన కష్టంమీద వాళ్ళ ఖజానా నింపుకోవటమా — వాళ్ళు మన దేశం వదిలేదాకా నిద్రపోము - స్వరాజ్యం మన జన్మహక్కు''

''అయితే సత్యాగ్రహం చేస్తే వాళ్ళు దేశం వదిలి పోతారా ?''

''ఆహా! వెళ్ళితీరాలి మహాత్మాగాంధీ నాయకత్వంలో జరిగే ఈ స్వరాజ్య పోరాటం ఆగదు సర్దార్ పటేలు, కాశీనాధుని నాగేశ్వరరావ్, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, నెహ్రూ, రాజన్‌బాబు మొదలయిన వాళ్ళు ఈ ఉద్యమాన్ని నడిపిస్తున్నారు నిస్వార్ధంతో, ప్రజాక్షేమంకోసం చేసే ఏ ఉద్యమాన్నీ ఎవరూ ఆపలేరు—''

''మరి స్వతంత్రం వస్తే మనకేం లాభంరా నాయనా''

''లాభమా—భలేదానివే బామ్మా—మన దేశాన్ని మనమే పాలించుకుని ఆనందంతో, ఐశ్వర్యంతో తులతూగుతాం — దేశంలో పేదా సాదా అంటూ వుండదు ప్రతివాడికి కావలసినంత తిండి, బట్టా, వుండటానికి చక్కటి యిల్లూ వుంటాయి — నిరుద్యోగులనేవాళ్ళు వుండరు — ఈ తెల్లదొరల ఆఫీసుల్లోలాగా, లంచాలు, అవినీతి, బంధుప్రీతి ఏదీ వుండదు — ప్రతివాడూ ఈ పాడు యింగ్లీషు చదువులు మానేసి, మన సంస్కృతంలోనే చదువుకుంటారు — దేశంలో ధర్మం నాలుగుపాదాలా నడుస్తుంది — యీ దేశంలో మనుషులందరూ బానిసత్వం నించి బయటపడి, స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటారు—''

''అయితే గాంధీగారు చేస్తున్న ఉద్యమం మనం కూడా ప్రోత్సహించవలసిందే''

''అంతేకాదు, ఈ త్యాగధనుల నిజాయితీని గ్రహించి ప్రతివాడూ మనముందు వున్న బాధ్యతను గుర్తించి స్వతంత్ర పోరాటంలో పాల్గొనాలి—''

''అవునురా నాయనా, నువ్వు చెప్పింది నిజమే! మన దేశం సుఖసంతోషైశ్వర్యాలతో తులతూగాలంటే స్వతంత్రం రావాలి—'' ''బోలో స్వతంత్ర భారత్‌కీ''

''జై''



''బ్రిటిష్‌వాళ్ళు వెళ్ళిపోయారు బామ్మా! మనకి స్వతంత్రం వచ్చేసింది''

''నిజమా నాయనా! ఇంతమంది పడ్డ శ్రమా, చేసిన త్యాగం ఫలించాయన్నమాట''

''అటు చూడు! చిన్న చిన్న చీమలన్నీ కలసి అక్కడ వున్న పురుగూ, పుట్రలను బయటకుతోలి భద్రంగా, సుఖంగా వుండాలని చక్కటి పుట్టలు కట్టుకున్నాయి''

''అవును మనంకూడా అలాగే శత్రువులను బయటకు తోలేసి స్వరాజ్యం సంపాదించుకున్నాం ఇక సుఖానికి లోటు వుండదు!''

*   *   *

''తాతయ్యా! ఏమిటి ఆ అరుపులు''

''అవా — అవి ఒకళ్ళు అరుస్తున్నవికావమ్మా! రకరకాలమంది రకరకాలుగా అరుస్తున్న అరుపులు''

''నాకేం అర్ధంకావటంలేదు తాతయ్యా! సరిగ్గా చెప్పు''

''అవా — చెపుతాను విను విద్యార్ధులేమో పరీక్షలు వద్దనీ, చదువుకోకుండా అందరూ పాసవాలనీ అరుస్తున్నారు చదువులు అయిపోయినవాళ్ళు ఉద్యోగాలు కావాలని అరుస్తున్నారు ఉద్యోగాలు చేస్తున్నవాళ్ళు జీతాలు పెంచమని అరుస్తున్నారు ఆ ప్రక్కన అరుస్తున్న ఆడవాళ్ళేమో ధరలు తగ్గించమనీ, అవినీతిని అరికట్టమని అరుస్తున్నారు''

''మరి ఆ ప్రక్కనే మాట్లాడకుండా చూస్తూ నుంచున్నదెవరు తాతయ్యా!''

''వాళ్ళేనమ్మా ఈ దేశాన్ని నడిపిస్తున్న వాళ్ళు కల్తీవర్తకులు వాళ్ళు నిత్యావసరాలన్నీ అందకుండా దాచేసి, నల్లబజారులో డబ్బు చేసుకుంటూ వుంటారు అన్ని వస్తువులనూ కల్తీచేసీ, సామాన్యుడ్ని పీల్చి రక్తం తాగుతుంటారు''

''మరి వాళ్ళను ఎవరూ పట్టుకోరా తాతయ్యా!''

'లేదమ్మా! పట్టుకోరు వాళ్లవల్ల లాభాలు వుంటాయని, వాళ్ళని పట్టుకోరు''

''వాళ్ళవల్ల ఏమిటా లాభాలు తాతయ్యా!''

''నీకు అవేవీ అర్ధంకావమ్మా! పెద్దయింతర్వాత తెలుస్తాయిలే''

''మరి తాతయ్యా!''

''మళ్ళీ ఏమిటమ్మా''

# ప్రశ్నావళి ()○○○○○()○○○○○() — కె రామలక్ష్మి

ఎ కె ఆర్ — బొంబాయి

గాంధీ యన్ ఫిలాసఫీ అంటే ఏమిటో మీకు అర్ధంకాదు మిడిమిడి జ్ఞానంతో తలబిరుసు సమాధానాలిస్తూ ప్రతి విషయాన్ని స్త్రీ దృష్టితో ఆలోచించే మీరు చాలా యెదగాలి మేడమ్

చిత్తం నేను క్షణ క్షణం యెదుగుతున్నాను నేర్చుకుంటున్నాను చచ్చేలోగా నా ఎదగడం, నా నేర్చుకోవడం ముగియదని నాకు తెలుసు మరి మీరో! ఎదిగేశారా ?! సర్వజ్ఞత్వం సిద్ధించి ఉద్బోధనలు చేయడానికి సిద్ధంగా ఉన్నారా? చూడండి, మనిషికి — ఆడదానికైనాసరే ! — కొన్ని అభిప్రాయాలుంటాయి అవసరమైన సమయంలో అహింసావాదంతో చేతులు కట్టేసి దేశాన్ని చిన్నాభిన్నం చేయడం నిర్వీర్యం చేయడంకాదా ? తన వారికి తెప్పించడానికి నిరసనవ్రతాన్ని ఆయుధంగా వాడి మొండిగా తన మార్గంకేసి తిప్పుకోవడం — జనాన్ని తలొంచడం కాదా ? గాంధీ గొప్పవాడు దరిద్రనారాయణుడు ఆయన మహాత్ముడు నేను కాదనలేదే స్త్రీ జాతిని సంఘంలో ముఖ్య భాగంగా పరిగణించిన ఆ మహావ్యక్తి అంటే, ఆయన జీవిత చరిత్ర అంటే నాకు యిష్టంలేదని ఎలా అనుకుంటారు ? ఎటొచ్చీ పటేల్‌వంటి ఉక్కుమనిషి అవసరం అయినప్పుడు మనకు 'శాంతి శాంతి' అనే గాంధీ ముందు నిలచి అస్త్రసన్యాసం చేయించాడే అని నా బాధ అంతే

జి ఎస్ పి - హైదరాబాదు

మనసున్న మానవుడు బ్రతకాలంటే కేవలం ఆహారం ఒక్కటే చాలా ?

★ చాలదు ఆ ఆహారాన్ని ఆనందంగా పంచుకుతినడానికి తోడుకూడా వుండాలి

ఎస్ జె ఆర్ — రామరాజుపల్లె

ఈ కాలంలో తండ్రి కొడుకుని, కొడుకు తండ్రిని నమ్మలేకపోతున్నారు. ఎందువలన ?

★ కాలమహిమ ! ఈ కాలంలో డబ్బుకి ఉన్న బలం యింక దేనికీ లేదు అది ఎవరిదగ్గర వుంటే వాణ్ని పీడించేవాళ్లూ, వాణ్ని నమ్మనివాళ్లూ వుంటూనే వుంటారు - మాతా పుత్ర విరోధాయ హిరణ్యాయ నమోనమః అన్న కథ వినలేదా మీరు ?

సి హెచ్ ఎల్ ఎన్ ఆర్ — గుడుగుంట్లపాలెం

మీ మెట్టినింటి పేరు భాగవతుల అయితే పుట్టినింటి పేరు 'కె' అని మీ పుస్తకాలమీద ప్రచురిస్తారేం?

★ అది నా పుట్టినింటి పేరు కనుక !

శ్రీభానూ — హిందుపురం

మార్పు కోరేవారికి మార్గదర్శి శ్రీశ్రీ అతన్ని మీరు ఎందుకు అనుసరించరు ?

★ ఆయనేం చేస్తున్నారని అనుకరించను ?!

బి బి - నిర్మల్

మీ సమాధానాలు సమాజంలో వున్న పచ్చి నిజాలను చాటిచెప్తున్నాయి గుణవంతురాలు, సంస్కారవతి, విద్యావంతురాలు, సౌశీల్యవతి యిన్ని సుగుణాలున్న అర్ధాంగి వుండగా భర్త చెడిపోవడానికి కారణాలు ?

★ అర్ధాంగి లక్షణాలు మంచిమడి కాదు భర్తని అర్ధంచేసుకొని రంజింపచేసుకోవడం కూడా తెలిసివుండాలి దాంపత్య జీవితం హాయిగా సాగాలంటే — సుగుణాలకుప్పలు కాదు కావలసింది అన్యోన్యమైన ఆకర్షణ అనురాగం - వాటిని మించి ఒకరిపై ఒకరికి మక్కువ కోరిక వుండాలి సెక్సు జీవితం సక్సెస్‌ఫుల్‌గా లేకపోతే - ఎంత రంభలాంటి పెళ్లాం వున్నా - ఎంత ఏకపత్నీవ్రతుడైన భర్త వున్నా - ఆ సంసారం నరకంగానే వుంటుంది

డి హెచ్ పి - భువనేశ్వరం

మీ దృష్టిలో జీవితం అంటే ఏమిటి ?

★ మనిషి అల్లుకునే రంగుల వల ఆదే వలలో సాలిగూట్లో ఈగలాగా చిక్కుకుపోయి - తెంచుకురాలేక, దాల్లో యిమిడిపోలేక సతమతమవుతాడు

కూర్చోమంటే కూర్చోడం, నించోమంటే నించోడం చేసే భర్తలమీద మీ అభిప్రాయం ?

★ వాళ్లంటే బుచ్చిబాబులని! (కీ శే బుచ్చిబాబుగారు కాదు రంగనాయకమ్మ స్వీట్‌హోమ్ కథానాయకుడు !)

ఎ వి ఆర్. — పవరపల్లి

వయసొచ్చిన ఆడపిల్ల పరాయి మగవాడిని కన్నెత్తి చూస్తే తప్పుపట్టే యీ పెద్దలు, పెళ్లిచూపుల పేరుతో - ఒక అంగడిలో బొమ్మను చూసినట్టు ఎంత మంది చూసిపోయినా సహనం వహిస్తారెందుకు ?

★ అవి తాము ఏర్పాటుచేసినవి కనుక ! ఎదిగిన పిల్ల వున్న తల్లితండ్రులకి పెళ్లి చేయాలన్న ఆత్రం ఆరాటమేగాని, ఆమె మనస్సులో ఏమనుకుంటోందో అడిగే విశ్రాంతి వుండదుకాబోలు

జి జి ఆర్ - ఇజ్జవరం

మృత్యుముఖాన వుండి మూడు నిమిషాలు ఉండే మనిషి తలచేదేమిటి ?

★ గుండె ఆగితే ఏమోగాని, ఉరిశిక్ష పడ్డ వ్యక్తికూడా పిచ్చికోరికలు కోరుతూ ఉరికంబందాకా నడుస్తాడు — నే చూశాను పాయసం కావాలనేవాళ్లు, భజన చేస్తాననేవాడు, కుర్చీలో కూర్చోపెట్టి తీసుకెళ్లండనేవాడు, ఏడుస్తూ వెళ్లేవాడు, శాపనార్ధాలు పెడుతూ వెళ్లేవాడు - అంతా రకరకాల మానసిక వ్యవస్థలలో సాగిపోతారు మృత్యుముఖానికి అందుకే ఉరితీసేవాడు 'నాయినా, నిన్ను ఉరితీయడంలో నా తప్పులేదు నీమీద సాక్ష్యం చెప్పినవాళ్లది తప్పు ' అని చెప్పి మరీ మీట పక్కకి తోస్తాడు!

వి జె ఎస్ — భువనేశ్వర్

ప్రేమించడంలో వున్న హాయి పెళ్లాడడంలో వుండదు ఎందుచేత ?

★ ప్రేమించడంలో హాయి వుంది బాధ్యత లేదు పెళ్లాడడంలో హాయి వుంది కాని అంతకు మించిన బాధ్యతలూ వుంటాయి — అంచేత బోర్ (మగవాళ్లకి !)

జి ఎస్ పి — హైదరాబాదు

మీ మహిళలు అంతర్జాతీయ మహిళా సంవత్సరం జరుపుకొంటున్నారు బాగానే వుంది కాని ఏ పాపం ఎరుగని పల్లెప్రజను యీ మాటలు చెప్పి చెడకొట్టడం బాగాలేదు

★ బాగుంది మీ వరస, పల్లె స్త్రీలు మహిళలు కారా?! వారికి సమస్యలు లేవా? నిజానికి దేశంలో గ్రామీణ స్త్రీ శక్తిని దోపిడీ చేస్తున్నంతగా ఎక్కడా జరగడంలేదు ●

---

"మరి మన యింటిముందు ఆ ముష్టివాడెందుకు అరుస్తున్నాడలా"

"ఆకలేసి వాడికి అన్నం కావాలమ్మా ! పోతులాగా వున్నా వాడు పని చేయడు కష్టపడకుండా కడుపునిండాలి ఈ బద్ధకస్తులకి "

"మరి ఆ బోర్డులు పట్టుకుని అరుస్తూ వెడుతున్నవాళ్ళెవరు తాతయ్యా !"

"వాళ్ళు ప్రాంతీయాభిమానులమ్మా! వాళ్ళు, వాళ్ళకి తప్ప బయటవాళ్ళకి ఎవరికీ చదువుకు సీట్లు యివ్వవద్దనీ, ఉద్యోగా లివ్వవద్దని అరుస్తున్నారు"

## చీమలు పెట్టిన పుట్టలు

"అంటే వాళ్ళకి వేరే రాజ్యం కావాలనా తాతయ్యా !"

"ఒకే దేశంలో వేరే రాజ్యం ఏమిటమ్మా ! అలా అనకూడదు"

"ఆ ప్రక్కనే కారులో పోతున్నాయన ఎవరు తాతయ్యా ! సీమదొరా !"

"అవునమ్మా ! మొన్నటిదాకా చదువూ సంధ్యా లేక బలాదూరుగా తిరిగినవాడే ఇవాళ వాళ్ళ చట్టం నాయకుడు అవగానే, వీడు సీమదొర అయిపోయాడు"

"మరి ఆ ప్రక్కన రిక్షా తొక్కుతున్న ముసలతను ఎందుకలా నవ్వుతున్నాడు"

"అతను స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నాడులే అమ్మా ! బహుశా ఆ పోరాటంలో పాల్గొన్న వాళ్ళను తల్చుకుని, ఏడవలేక నవ్వివుంటాడు"

"సరిగ్గా చెప్పు తాతయ్యా ! నాకేం అర్ధం కావటంలేదు."

"నీకు అర్ధంకాదులేకానీ, రేపు క్లాసులో అప్పచెప్పవలసిన పద్యం ఏదీ — చదువు"

"చీమలు పెట్టిన పుట్టలు పాముల..." ◉